ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
మంగళవారం I ఆగష్టు 2023 8 పేజీలు

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి



-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్‌పాయ్

*ఉట్నూర్, ప్రభాతవార్త:* గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.

2 లో..

## వసతి గృహాల్లోని విద్యార్థులకు...

2 లో..

# కళ్లకలక



ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సివిల్ జడ్జి సంపత్ వైద్యాధికారులు

-సలహాలు, నివారణోపాయాలు తెలియజేసిన ఆప్తమాలజిస్టులు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పలు,వసతి గృహాల్లో, పాఠశాలల్లో విద్యార్థులు కళ్ల కలకతో బాధపడుతున్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 713 మంది విద్యార్థులుండగా ఈ నెల 23న కొందరికి కళ్ల కలక వచ్చింది. వీరి నుంచి 260 మంది విద్యార్థులకు వ్యాప్తిచెందింది. ఆదివారం ఏడుగురిని ప్రత్యేక గదిలో ఉంచి చికిత్స అందిస్తున్నామని మండల వైద్యాధికారి అనిల్ రావు తెలిపారు. మంచిర్యాలలోని బీసి గురుకులంలో 20 మందికి, కస్తూర్భాలో 90 మందికి పైగా కళ్లకలక రావడంతో చికిత్సనందిస్తున్నారు. కొమురంభీం జిల్లా గన్నారంలోని జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలలోని 200 మంది విద్యార్థినులకు, కాగజ్‌నగర్ పట్టణ కాపువాడలోని కస్తూర్భా బాలికల పాఠశాలలో 60 మంది విద్యార్థినులకు కళ్లకలక సోకగా.....

2లో...



వివరాలు 2 లో..

## దశాబ్దాల ప్రజల కల...

# సాకారమైన వేళ

- శరవేగంగా చెన్నూర్ అభివృద్ధికి ప్రణాళికలు
- సుమన్ బలమైన నాయకుడు కావడం వల్లే ఈ పురోభివృద్ధి
- నాలుగు కోట్లతో నాలుగు ఎకరాలలో బస్ డిపో ప్రారంభోత్సవం



*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

సుమన్ టిఆర్ఎస్ పార్టీలో బలమైన నాయకుడుగా ఎదగడం వల్లేనే చెన్నూర్ ప్రజల చిరకాల వాంఛలు నెరవేరేలా ప్రణాళికలు చేస్తున్నారు. చెన్నూర్ పట్టణంలో 4 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే చెన్నూర్ బస్ డిపో పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ చెన్నూర్ నియోజకవర్గ ప్రజలకు ఇదొక సుదినం. డిపో ఏర్పాటు పట్ల సహకరించిన ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల చెన్నూర్ బస్ డిపో నేడు సాకారం అవుతుదన్నారు. గత ప్రభుత్వాల హాయంలో ఎన్నో ఆందోళనలు చేసిన ఎవరూ పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి కేసిఆర్ అడిగిన వెంటనే కోరిక మన్నంచి నియోజకవర్గ ప్రజల కోరకు బస్ డిపో మంజూరు చేశా రని వారికి ప్రత్యే కంగా కృత జ్ఞతలు తెలియ జేశారు.

2లో...

## పూర్తిస్థాయి.. ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు...

# సిద్ధంగా ఉండాలి



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :*

జిల్లాలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి సిర్పూర్ ఆసిఫాబాద్ నియోజకవర్గాలలోని సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో వచ్చే సాధారణ శాసనసభ ఎన్నికలకు జిల్లాలు చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూరిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడే అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిని పనులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

సోమవారం 50 అర్జీలు అందాయి.

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.రాహుల్, మోతిలాల్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

# దశాబ్దాల ప్రజల కల సాకారమైన వేళ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** సుమన్ టిఆర్ఎస్ పార్టీలో బలమైన నాయకుడుగా ఎదగడం వల్లేనే చెన్నూర్ ప్రజల చిరకాల వాంఛలు నెరవేరేలా ప్రణాళికలు చేస్తున్నారు. చెన్నూర్ పట్టణంలో 4 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించే చెన్నూర్ బస్ డిపో పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ చెన్నూర్ నియోజకవర్గ ప్రజలకు ఇదొక సుదినం. డిపో ఏర్పాటు పట్ల సహకరించిన ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కల చెన్నూర్ బస్ డిపో నేడు సాకారం అవుతుదన్నారు. గత ప్రభుత్వాల హాయంలో ఎన్నో ఆందోళనలు చేసిన ఎవరూ పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి కేసిఆర్ అడిగిన వెంటనే కోరిక మన్నించి నియోజకవర్గ ప్రజల కోరకు బస్ డిపో మంజూరు చేశారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నేషనల్ హైవేకి ఆనుకోని నాలుగు ఎకరాల్లో కోట్ల రూపాయలతో బస్ డిపో నిర్మాణం రెండు నెలల్లో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించారు. రెండు



నెలల్లో బస్ డిపో నిర్మాణం పూర్తి చేసుకొని చెన్నూర్ కేంద్రంగా మంచిర్యాల, జైపూర్, భీమారం, కోటపల్లి మండలాలతో పాటు నెన్నెల, భీమిని, కన్నెపల్లి,మంథని, కాటరం, మహదేవపూర్, గోదావరిఖని, పెద్దపల్లి, ఆదిలాబాద్, బాసర వరకు రవాణా సౌకర్యం ఉండేలా బస్సులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బస్ డిపో ఏర్పాటుకు సహకరించిన మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, పువ్వాడ అజయ్‌తో పాటు ఆర్టీసీ చైర్మన్ గోవర్ధన్, ఎండి సజ్జనార్లకు సుమన్ ధన్యవాదాలు తెలిపారు.

**-చెన్నూర్‌లో చేపట్టిన అభివృద్ధి పనులు....**

ఇప్పటికే చెన్నూర్ పట్టణంలో 168 కోట్లతో అభివృద్ధి పనులు కొన సాగుతున్నాయి. వర్షాకాలం ముగిసిన వెంటనే 1658 కోట్లతో సుమారు లక్ష ఎకరాలకు నీరు అందించే చెన్నూర్ ఎత్తిపోతల పథకం పనులు, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులు ప్రారంభి స్తామన్నారు. గతంలో గెలిచిన పార్టీలు, నాయకులు ఈ ప్రాంత అభి వృద్ధిని విస్మరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో చెన్నూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుదన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, పనిచేసే నాయకులని తిరిగి గెలిపించాలని కోరారు.

**-విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి...**

విపక్షాల దుష్ప్రచారాలు, మోసపూరిత వాగ్దానాలు నమ్మకూడదని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దీవించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మాపై అపనమ్మకాన్ని పెంచే విధంగా ప్రభుత్వ పథకాలు చూసి ఓర్వలేక ఏవో అవాకులు చెవాకులు పేలుతూ ప్రజల మనస్సును కలుషితం చేసే దిశగా విపక్షాలు ప్రయత్నాలు కొన సాగిస్తు న్నాయని వాటిని నమ్మవద్దని కోరారు.

# వసతి గృహాల్లోని విద్యార్థులకు కళ్ల కలక

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** మంచిర్యాలలోని బీసి గురుకులంలో 20 మందికి, కస్తూ ర్బాలో 90 మందికి పైగా కళ్లకలక రావడంతో చికిత్స నందిస్తున్నారు. కొము రంభీం జిల్లా గన్నారంలోని జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాలలోని 200 మంది విద్యార్థినులకు, కాగజ్‌నగర్ పట్టణ కాపువాడలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో 60 మంది విద్యార్థినులకు కళ్లకలక సోకగా వారిని స్వస్థలాలకు పంపించినట్లు అధికారులు తెలిపారు.

**-సంక్షేమ హాస్టల్‌ను సందర్శించిన చెన్నూర్ జడ్జి, పోలీసులు వైద్యాధికారులు....**

జిల్లా జడ్జి ఆదేశాల మేరకు కళ్లకలకతో బాధపడుతున్న సంక్షేమ హాస్టల్ విద్యార్థులను కలిసిన అధికారులు, పూర్తి నివేదికను తయారు చేసి జిల్లా జడ్జికి ఇవ్వనున్నట్లు వారు తెలియజేశారు.

**-కళ్ల కలక లక్షణాలు ఏమిటి.?**

ఒక కన్ను లేక కళ్లు ఎర్రగా అవ్వడం, కళ్లలో మంట, నొప్పి, లేక దురద, కను రెప్పలు వాపు రావడం, కంటి రెప్పలు అతుక్కోవడం(ముఖ్యంగా పొద్దున లేచేసరికి ఎక్కువ ఊసులతో కను రెప్పలు అతుకొన్ని ఉండడం కనిపిస్తుంది) ఎక్కువ



వెలుగు చూడలేకపోవడం కళ్ల నుంచి నీరు లేక చిక్కటి ద్రవం కారడం బ్యాక్టీరియా వల్ల కలిగిన కళ్ల కలకలో చీము వచ్చే అవకాశం ఉంది. ఆ ఇన్ఫెక్షన్ కను గుడ్డులో వ్యాప్తి చెందితే చూపు పోయే ప్రమాదం ఉంది. కళ్ల కలకలు కారణమైన వైరస్ వల్ల సాధారణ జలుబుకు కూడా వస్తుంటుంది. చిన్న పిల్లల్లో జ్వరం వంటి లక్షణాలు కూడా కలుగవచ్చు.

**-చికిత్స ఏమిటి?**

ఈ లక్షణాలు కనిపించినప్పుడు కళ్లు నలవడం లేదా కంట్లో చేతులు పెట్టడం చేయకూడదు. శుభ్రమైన టిష్యూ లేక కర్చీఫ్ వాడి కళ్లు తుడుచుకోవాలి. నల్లటి అద్దాలు పెట్టడం వల్ల లక్షణాల నుంచి కొంత ఉపశమనం లభించవచ్చు. కాంటాక్ట్ లెన్స్ పెట్టుకునే వారు వెంటనే వాటి వాడకం ఆపేయాలి. వైరస్ వల్ల కలిగే సమస్య సాధారణంగా ఒకటి రెండు వారాలలో తగ్గిపోతుంది. బ్యాక్టీరియా వల్ల కలిగిన సమస్య అయితే ఇన్ఫెక్షన్ తీవ్రతను బట్టి. సరైన మందు సరైన మోతాదులో, తగినన్ని రోజులు తప్పకుండా వాడాలి.

**-నివారణ చర్యలు ఏమిటి?**

ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందే ఈ సమస్య రాకుండా నివారించడానికి చేతులు తరుచూ శుభ్రంగా కడుక్కోవాలి. తరుచు కళ్లను ముట్టుకోవడం మానేయాలి, కళ్లద్దాలు వాడడం వల్ల కళ్లు ముట్టుకోవడం తగ్గి, ఇలాంటి ఇన్ఫెక్షన్స్ రాకుండా ఉంటాయి. ఈ సమస్య ఉన్నప్పుడు జనంలో తిరగడం స్విమ్మింగ్ పూల్స్ వాడడం వంటివి మానుకుంటే మంచిది. కళ్ల కలకలు ఉన్న వారు వాడిన టవల్స్, కర్చీఫ్ లేదా చద్దర్లు ఇతరులు వాడకూడదు, ముఖ్యంగా చిన్న పిల్లలకు ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు స్కూల్‌కు పంపకుండా, వ్యాప్తి అరికట్టడానికి ప్రయత్నించాలి. సొంత వైద్యంతో ఆలస్యం చేయకుండా సమస్య చిన్నగా ఉన్నప్పుడే వైద్యుల సలహా మేరకు పూర్తి చికిత్స తీసుకోవడం మంచిదని ఆప్తమాలజిస్టులు తెలియజేస్తున్నారు.

# పూర్తిస్థాయిలో ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** జిల్లాలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి సిర్పూర్ ఆసిఫాబాద్ నియోజకవర్గాలలోని సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో వచ్చే సాధారణ శాసనసభ ఎన్నికలకు జిల్లాలు చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూరిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడే అధికారులు తమ



సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిని పనులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్యాత్మక , అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 584 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 78 రూట్లను ఏర్పాటు చేసి 78 మంది రూట్ అధి కారులను నియమించడం జరి గిందని, అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి నెలకొన్న సమస్యలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అచ్చేశ్వ ర్‌రావు, ఆర్‌డిఓ రాజేశ్వర్, సీఐలు, ఎస్ఐలు, తహసీల్దార్లు, జోనల్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజీ తరువాయి :** బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన యం.డి ఖాజాఫ్రరుద్దీన్ తన తండ్రి పేరిట కన్నాల గ్రామ శివారులో భూమి పట్టా ఉండేదని, ఇట్టి భూమి ధరణి పోర్టల్లో నిషేధిత భూమిగా చూపుతుందని, ఇట్టి భూమిని పట్టా భూమిగా సవరించి మా తండ్రి మరణించినందున ఇట్టి భూమిని మిగిలిన వారసులమైన మా పేరిట పట్టా చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ తన తాత పేరిట ఉన్న భూమిని 2016 సం॥లో మా తాతకు వారసులు ఎవరు లేరని తప్పుడు సమాచారం అందించడంతో పాటు 1/70 యాక్ట్ క్రింద భూమిని ఒక వ్యక్తి తన పేరిట పట్టా చేసుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ మండలం జక్రాన్పల్లి గ్రామానికి చెందిన మాన్యం దేవావర తమకు కోర్టు తీర్పు ద్వారా దండేపల్లి మండలం రెబ్బనపల్లి గ్రామ శివారులో సక్రమించిన భూమి సర్వే నంబర్ ధరణిలో కనిపించడం లేదని, మిస్సింగ్ సర్వే నంబర్ టి.ఎం.33లో దరఖాస్తు చేసుకున్నామని, ఇట్టి సర్వే నంబర్ ధరణి నందు కనబడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన మామిడి సరోజ తాను కూలీ పని చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, తన భర్త గేదెలు కాయడానికి వెళ్లి గోదావరిలో పడి మృతి చెందాడని, సంబంధిత పరిహారం డబ్బులు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం నాయికిం పేట గ్రామానికి చెందిన గౌతురి కమల తన మామ పేరిట మెట్‌పల్లి శివారులో ఉన్న భూమిని ధరణిలో తన పేరిట పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నానని, తన పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం దేవుల వాడ గ్రామానికి చెందిన అసరెల్లి సమ్మయ్య తాను కూలీ పని చేసుకుంటూ అద్దె ఇంటిలో జీవిస్తున్నానని, గతంలో మావోయిస్టుగా పనిచేసి లొంగిపోయినందున ప్రభుత్వం అందించిన 2 గుంటల భూమిలో టి.ఎస్‌డబ్ల్యు.ఆర్.ఈ.జె.ఈ(గురుకుల వసతి గృహం) నిర్మించినందున వేరే చోట ఇంటి నివాస స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం బురద గూడెం గ్రామానికి చెందిన దుర్గం లక్ష్మీ తన మామ పేరిట ఆకెనపల్లి గ్రామ శివారులో ఉన్న భూమిని గత 65 సంవత్సరాలుగా తాము సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, తన మామ, భర్త మరణానంతరం ఇట్టి భూమిని ఒక వ్యక్తి తప్పుడు పత్రాలు సమర్పించి తన పేరిట దొంగ పట్టా చేసుకున్నాడని ఈ విషయమై విచారణ జరిపి తన పేరిట పట్టా చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన దుర్గం మల్లయ్య తాను గ్రామ శివారు నందు భూమిని కొనుగోలు చేశానని, ఇట్టి భూమిని తన పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 50 దరఖాస్తులు అందాయని ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలి

ఉట్నూర్, ప్రభాతవార్త:



**మొదటి పేజీ తరువాయి :** గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజల సమస్యల అర్జీల దరఖాస్తులను ఆమె స్వీకరించారు. నార్నూర్ మండల భీంపూర్ గ్రామానికి చెందిన జె.తిరుపతి తనకు గురుకులం పాఠశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించాలని, ఉట్నూర్ మండలం వేణునగర్ గ్రామానికి చెందిన రాథోడ్ అనిత తనకు ఆశ్రమ పాఠశాలలో వర్కర్‌గా నియమించమని దరఖాస్తులు సమర్పించారు.సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పీఓ ఆదేశించారు. ఈప్రజావాణిలో డీడీ దిలీప్‌కుమార్, ఏపీఓ కనక భీంరావు, ఏడీఎం హెచ్ఓ కుడ్మ బాలు,ఏఓ రాంబాబు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, పీహెచ్ఓ సందీప్, జేడీఎం నాగభూషణం పాల్గొన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

**- బీజేపీ నేత, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ డిమాండ్**

**- సీఎం కేసీఆర్ ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యాడు**



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఏర్పడ్డ వరదలతో సర్వం కోల్పోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర ఎన్నికల కమిటి చైర్మెన్, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం రోజు ఈటెల రాజేందర్ నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి నివాసంలో పలువురు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ముఖ్య నేతలతో కలిసి సమావేశంలో మాట్లాడారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గత సంవత్సరం వరదల వల్ల ఏర్పడ్డ పంట నష్టపరిహారాన్ని ఇప్పటి వరకు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించి రైతుల బాగుకోసం తీసుకువచ్చిన ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయడం లేదని అన్నారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి రైతాంగ వ్యవసాయం గురవుతుందని పేర్కొన్నారు. రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వం కట్టాల్సిన ఫసల్ భీమా యోజన వాట కట్టకపోవడం వల్ల రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని పేర్కొన్నారు. వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజానీకానికి [illegible] అందించడంలో అధికార యంత్రాంగం ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజలకు కావాల్సిన నిత్యావసరాలు సరుకులను పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సమకూరుస్తున్నారన్నారు తప్పా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు ఉత్త చేతితో పర్యటిస్తున్నారు తప్పా వారికి సహాయ సహకారాలు అందించడం లేదని ఆరోపించారు. వరదల ద్వారా ఇళ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికి తక్షణ సాయం కింద సరుకుల కొరకు రూ.25000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరదల ద్వారా సర్వం కోల్పోయిన రైతులను ప్రజానీకాన్ని ఆదుకోనట్లయితే భారతీయ జనతాపార్టీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. సీఎం కేసీఆర్ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఫామ్‌హౌజ్‌కే పరిమితమయ్యాడని ఎద్దేవచేశారు. ప్రతీ సంవత్సరం వరదల వల్ల ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సీఎం కేసీఆర్ అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పలు గ్రామాలు కూడా భారీ వర్షాల వల్ల నీట మునిగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేష్, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, పార్లమెంట్ ఇంచార్జి అయ్యన్నగారి భూమయ్య, పార్లమెంట్ ప్రభారి అల్జాపూర్ శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, రావురాలు పాటిల్, మోహన్‌రావు పాటిల్, బీజేపీ నాయకులు అలివేలు మంగ, గిల్లి విజయ్, జానుబాయ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్, ఒడిసెల అర్జున్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట మునిగిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల బాధితులను పలకరిస్తున్న ఈటెల రాజేందర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిద్దాపూర్ గ్రామంలో గల డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు నీట మునిగాయి. సోమవారం రోజు బీజేపీ రాష్ట్ర ఎన్నికల చైర్మెన్, హుజురాబాద్ ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా పర్యటనలో భాగంగా నీటమునిగిన సిద్దాపూర్ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల బాధితులతో ఆయన మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహశ్వర్‌రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కుభీర్, ప్రభాతవార్త :

మండల కేంద్రమైన కుభీర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు సొనారి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారి అజీముద్దిన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భైంసా నుంచి వచ్చే 33 కెవి విద్యుత్ లైన్ స్థంభాలు వంగిపోయాయి. ప్రమాదకరంగా మారాయి. విద్యుత్ స్థంభాలు సరిచేస్తున్నందున మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా ఏర్పడుతుందని, ప్రతీ ఒక్కరు ఇట్టి విషయాన్ని గమనించాలన్నారు.

## ఈవీఎం యంత్రాలపై అవగాహన



పెంబి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ శాఖ అధికారులు ఓటర్లకు ఈవీఎం యంత్రాలపై అవగాహన కల్పించారు. ఓటు వేసే సమయంలో సదరు ఓటర్లు అయోమయానికి గురి అవకుండా ఉండడానికి యంత్రం పనిచేసే విధానంను ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, ఆర్ఐ హుస్సేన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, గ్రామ సర్పంచ్ శేఖర్ గౌడ్, కార్యదర్శి అనిల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

పెంబి, ప్రభాతవార్త :



ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని పెంబి మండల ఎంపిడివో రత్నాకర్‌రావు తెలిపారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు పెంబి మండల కేంద్రంతో పాటు మందపెల్లి, నాగపూర్ గ్రామాలలో వర్షపు బొట్టు ఒడిసిపట్టి కార్యక్రమంను నిర్వహించి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మించడం జరుగుతుందని అన్నారు. వర్షాకాలం కాబట్టి వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుధాకర్, ఎంపిపి కవిత గోవింద్, వైస్ ఎంపిపి గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల నరేంధర్‌రెడ్డి, సర్పంచ్ శేఖర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఏపివో గంగాధర్, ఈసీ రాజశేఖర్, టిఎ నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ గోపి, కారోబార్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కడెం, ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పంచాయతీ కారఇ్మక సంఘం కడెం మండల అధ్యక్షులు మహేష్ అన్నారు. సోమవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలో మండల పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శిభిరం వద్ద వారు మాట్లాడారు. పంచాయతీ కార్మికులు గత 26 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తన్నట్లు వ్యవహరించడం సరికాదని మండిపడ్డారు. చాలీ చాలని జీతాలతో పంచాయతీ కార్మికులు కుటుంబాలను పోషించడం చాలా కష్టంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంచాయతీ కారఇ్మకుల సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ఆనంద్‌రావు పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో హల్దా గ్రామ యువకుల చేరిక




నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

భైంసా పట్టణంలోని ముధోల్ కాంగ్రె పార్టీ ఇంచార్జి సిందే ఆనంద్‌రావు పటేల్ ఆధ్వర్యంలో కుభీర్ మంలడం హల్దా గ్రామ యువకులు 15 మంది సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆనంద్‌రావు పటేల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ఆదరణ పెరిగిపోతుందని అన్నారు. విభజించు పాలించు అనే నినాదాన్ని తిరస్కరించి రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజల్లో ఎప్పటికప్పుడు ఎండగడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా మండల ప్రసిడెంట్ రామేశ్వర్, పార్టీ సీనియర్ నాయకులు అహ్మద్, తానూర్ మండల వైస్ ప్రసిడెంట్ భగవాన్, భైంసా మండల వైస్ ప్రసిడెంట్ సాయినాథ్ పటేల్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రామ్‌నాథ్ నాయక్, మారెరో దిలీప్, రవిపోతన్న భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను కలిసిన మోహన్‌రావు పటేల్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి నివాసంలో ఇటీవల భారీ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న లోతట్టు ప్రాంతాల ప్రజల్ని కలిసి వారి సమస్యల్ని నేరుగా తెలుసుకోవడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మెన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌ను ముధోల్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్‌రావు పాటిల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ముధోల్ నియోజకవర్గంలోని పలు పంటలు నష్టపోయిన, నివాసం కోల్పోయిన ప్రజలకున్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వానికి తమ ప్రాంత ప్రజల సమస్యలు తెలియపరచాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోవారివెంట జిల్లా నాయకులు అసెంబ్లీ కన్వీనర్, మండల నాయకులు, గ్రామ నాయకులు,పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్**



పెంబి, ప్రభాతవార్త :

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని, రోగాలను అరికట్టవచ్చని పెంబి గ్రామ సర్పంచ్ పూర్ణ చందర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రధాన వీధులను తాత్కాలికంగా సిబ్బందితో పరిశుభ్రం చేయించారు. వర్షాకాలం కారణంగా గ్రామంలోని పలువురి ఇంటి పరిసరాలను పరిశీలించి వరద నీరు, మురుగు నీరు నిల్వ ఉన్న చోట్లలో నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్‌తో చల్లించారు. మురుగు నీటిని నివారించే సంబంధిత మందును యంత్రాలతో చల్లించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి అనీల్, కారోబార్ జగన్నాథం, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ 11వ ఆవిర్భావ దినోత్సవం



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తెలంగాణ విద్యార్థి పరిషత్ 11వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థి పరిషత్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద జిల్లా అధ్యక్షుడు చేతుల మీదుగా టీజీవీపీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉద్యమాలలో పురుడోసుకొని విద్యార్థి ఉద్యమాలే ధ్యేయంగా ముందుకు వెళ్తున్న సంస్థ తెలంగాణ విద్యార్థి పరిషత్ అని తెలిపారు. ఎల్లప్పుడు విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల పక్షాన పోరాడుతూ విద్యార్థులకు కావాల్సిన రావాల్సిన అన్ని రకాల మౌలిక వస్తువుల కల్పన కోసం ప్రభుత్వాలతో పోరాటం చేస్తూ ఎలప్పుడు ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ స్టడీ సర్కిల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డల ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణ నాయకులు బోథ్ నియోజక వర్గ కన్వీనర్ గొర్ల నరేందర్ యాదవ్, కో కన్వీనర్ ఉల్లెంగుల సతీష్‌కుమార్, సీనినయర్ నాయకులు అవునూరు శ్రీనివాస్, సీనియర్ నాయకులు సంతోష్ పాల్గొన్నారు.

---

## సమస్యలను పరిష్కరించుకోవడానికి సంఘం నేతలు కృషి చేయాలి

**-మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్**



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
ఐక్యంగా ఉంటూ సమస్యలను పరిష్కరించుకోవడానికి సంఘం నేతలు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్ సూచించారు. ఇటీవల ఆచారి సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా సోమవారం సంఘ భవనాన్ని ఏర్పాటు చేశారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరై సంఘ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దేవన్న, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కౌన్సిలర్ ప్రకాష్, నాయకులు జాలిల్ పాషా, ఫిరోజ్, గంగన్న తదితరలు పాల్గొన్నారు.

## వార్డులోనూ కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు

**-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

**- సదాసీదాగా పురపాలక సర్వసభ్య సమావేశం**

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
పార్టీలకు అతీతంగా అన్ని వార్డుల్లోనూ కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల ఇక్కట్లను పరిష్కరించాలన్న ఏకైక లక్ష్యంతో పురపాలక కౌన్సిల్ పని చేస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్పష్టం చేశారు. పురపాలక సర్వ సభ్య సమావేశాన్ని సోమవారం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా 25 అంశాలతో కూడిన ఆజెండాను సమావేశంలో ప్రవేశపెట్టగా మెజార్టీ సభ్యులు ఆమోదించడంతో సమావేశం ముగిసింది. అంతకు ముందు ఇటీవల స్వర్గస్తులైన మాజీ సీఆర్ఆర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్తిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
రాష్ట్ర వ్యాప్తంగా పారిశుధ్య కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మద్దతుగా ప్రకటించగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 26 రోజులుగా సమ్మె చేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆదిలాబాద్ బీఎస్పీ జిల్లా కమిటీ సంఘీభావం తెలియజేశారు. జిల్లా ఇన్‌చార్జి రత్నాపురం రమేశ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదరి లక్ష్మణ్ యాదవ్, కార్యదర్శి అరీఫ్ మీర్జా, అసెంబ్లీ అధ్యక్షురాలు మెస్రం మీనా, సంతోష్, సృజన్ పాల్గొన్నారు.

## బ్రిడ్జిల మంజూరు కోసం ప్రభుత్వం చొరవ చూపాలి

**ఉట్నూర్,ప్రభాతవార్త:**



సీసీడీపీ నిధులు ఆదివాసీ గ్రామాల రోడ్లు, బ్రిడ్జిల కోసం మంజూరైన ఫారెస్ట్ అధికారులు వాటిని అడ్డుకుంటున్నారని, కనుక ప్రభుత్వం వెంటనే దీనిపై చర్య తీసుకోవాలని ఈసందర్భంగా రాజ్ గోండు సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు పెందూర్ ప్రభాకర్ కోరారు. వర్షాకాలం వచ్చిందంటే చాలా ఇబ్బంది ఏర్పడుతుందని, గ్రామాలలో రోడ్డు సౌకర్యం లేక వాగులు, వలన బయట వెళ్లడానికి చాలా ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. అలాగే ఇతర మారుమూల గ్రామాల్లో తాగునీటి కోసం బోర్ వెల్స్‌గానీ ఇతర సౌకర్యాలు కల్పించాలని ఈసందర్భంగా కోరారు. ఈకార్యక్రమంలో రాజ్‌గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగం విషం రావు, కొడమెత్త శంకర్ కుడుమత నాగోరావ్, అర్క రాహుల్, కుడ్మేతే సోము పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**-జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. సోమవారం మండలంలోని హర్కాపూర్ తండాగ్రామంలో మురికి కాల్వల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ హయాంలో గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో జడ్పీ చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ సేవంతబాయి రోహిదాస్, మాజీ ఎంపీటీసీ భవాలే సత్యానంద్, సామాజిక కార్యకర్త జునెద్, గ్రామస్తులు ఉమాజీ, సంతోష్, పర్సురాం, ప్రేమ్‌సేవాలాల్, ప్రశాంత్ పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## నాగోబా ఆలయాన్ని మరిన్నో అద్భుతంగా తీర్చిదిద్దడానికి కృషి

**-గ్రీన్ ఇండియా చాలెంజ్ రాష్ట్ర డైరెక్టర్, ఖానాపూర్ నియోజక వర్గ నాయకుడు పూర్ణచందర్ నాయక్**



**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ఆలయాలను అద్భుతంగా తీర్చిదిద్దారని గ్రీన్ ఇండియా చాలెంజ్ రాష్ట్ర డైరెక్టర్ ఖానాపూర్ నియోజక వర్గ నాయకుడు పూర్ణచందర్ నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో కొలువుదీరిన నాగోబాను దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ తుకారాం, పూర్ణచందర్ నాయక్‌ను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ తుకారాం, ఆలయ చరిత్రను ఆయనకు వివరించారు. ఈకార్యక్రమంలో పూర్ణచందర్ నాయక్, యువసేన సభ్యులు పొద్దేటి నరేష్‌గౌడ్, సృజన్, ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకుడు పృధ్వీరాజ్, సభ్యులు పాల్గొన్నారు.

## బరంపూర్ మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండలంలోలని బరంపూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని మండల సాధన సమితి నాయకులు సోమవారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు మాట్లాడుతూ నూతన మండల ఏర్పాటును రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కి వినతి పంపుతూ మండల ఏర్పాటుకు నా సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో బోథ్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్, మండల సాధన సమితి నాయకులు బొల్లారపు బాబన్న, ఝరి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సర్పంచులు రమేశ్‌రెడ్డి, రాజేశ్వర్, మాజీ సర్పంచ్ విఠల్, మేకల మల్లన్న, సత్యనారాయణ, నర్సిములు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ...హెల్ప్‌లైన్ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలి

## ... డిప్యూటీడీఎం హెచ్ఓ సీతారాం

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసి హెల్ప్‌లైన్ నెంబర్లను అత్యవసర సమయాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సీతారాం తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో గర్భిణీ స్త్రీలకు, అబులెన్స్‌కు సంబంధించి, డయేరియా, ఆపదలో వారి కోసం, డయేరియా, సీజనల్ వ్యాధులు, పైప్‌లైన్ లీకేజిలు అత్యవసర సేవల కోసం ప్రజల సౌకర్యార్థం హెల్ప్‌లైన్ నెంబర్ల ( జిల్లా నెం.8919448156), (కాగజ్‌నగర్ నెం. 6301969060) ఉపయోగించుకోవాలని అన్నారు. అత్యవతసర చికిత్సలు అవసరం ఉన్న వారు ఈ నెంబర్లకు కాల్ చేయాలని వెంటనే అక్కడి సిబ్బందికి సమాచారం ఇచ్చి వైద్యం అందేలా చేస్తామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు వేడి నీరు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారం లేకుండా శుభ్రత పాటించాలని అన్నారు. నివాస ప్రాంతాల్లో మురికి నీరు నిల్వ ఉండకుడా చూడాలన్నారు. వార్షాకాలంలో డెంగీ, మలేరియా, టైపాయిండ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుందని, వీటిని నియంత్రించేందకు ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది సహకరించాలని కోరారు. నాలీలు, డ్రైనేజిలు చెత్తా చెదారం లేకుండా గ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏఎన్ఎంలు, ఆవవ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పీహెచ్‌సీల్లో అన్ని మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలు అనారోగ్య సమస్యలు వస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని అన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సహకరించాలని కోరారు.

# అనుమతి లేకుండా రిజర్వే ఫారెస్టులోకి వెళ్లరాదు

## ... బుగ్గ జలపాతం సందర్శనకు అనుమతులు లేవు

**వాంకిడి, ప్రభాతవార్త :** వాంకిడి మండలంలోని సర్కేపల్లి బుగ్గ జలపాతం రిజర్వ్ పరిధిలో ఉన్నందున ప్రజలు, యువకులు, పర్యాటకులు అటువైపు వెళ్లేందేకు అనుమతి లేదు. ఆ ప్రాంతంలో గతంలో పశువులపై చిరుత పులి దాడి చేసి హతమార్చిన సంఘటనలు ఉన్నాయి. పులులు, ఏలుగుబండ్లు, అడవి పందులు మనుషులపై దాడి చేసే ప్రమాదం ఉంది. కావున ప్రజలు అటవీ శాఖ అధికారుల అనుమతి లేకుండా ఎరవైనా జలపాతం వైదపు వెళ్తే



చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారు. అదే విధంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జలపాతం వద్ద వరద ఉధృతి అధికంగా ఉండటం, లోతు ఎక్కువగా ఉండటంతో ప్రాణాలకు హాని జరిగే ప్రమాదం అధికంగా ఉందని, ప్రజలు కొదిన దసేపటి ఆహ్లాదం కోసం ప్రణాల మీదకు తెచ్చుకోవద్దని ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పల కొండ హెచ్చరించారు. ఆయనతో పాటు ఎఫ్ఎస్ఓ ఎండి అత్తరుద్దీన్, కె.లక్ష్మణ ఉన్నారు.

# ఇంటర్ అడ్మీషన్ల గడుపు పెంపు

## .. ఆగస్టు 5 లోపు అడ్మీషన్లు చేపట్టాలని ఆదేశం

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విదార్థులు చేరడానికి అడ్మీషన్ల గడువును ఆగస్టు 5వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు మొదటి సంవత్సరం అడ్మీషన్ చేరడానికి జూలై 31 వరకు మాత్రమే గడువు ఉందని వరుసగా కురిసిన భారీ వర్షాల కారణంగా విద్యార్థుల సౌలభ్యం కొరకు ఈ గడువును ఆగస్టు 5వ తేదీ వరకు డిగించినట్లు తెలిపారు. రెగ్యూలర్ ఇంటర్ అడ్మీషన్ల కొరకు టి.సి తప్పనిసరిఅని స్పష్టం చేశారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఆదేశాల మేరకు ప్రైవేటు జూనియర్ కళాశాలలో అడ్మీషన్ పొందగోరే విద్యార్థులు గడువు తేదీ ముగిసిన తర్వాత ఆగస్టు 6 నుండి 16వ తేదీల్లో రూ. 500 లేట్ ఫీజ్ చెల్లించాల్సి ఉంటుందని ఈ నేపథ్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మీషన్ల ప్రక్రియ గడువు తేది ఆగస్టు 5 లోగా పూర్తి చేయాలని సూచించారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల వంట వార్పు

*దహెగాం, ప్రభాతవార్త :*



దహెగాం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 26వ రోజుకు చేరుకున్న సందర్భంగా జిపి కార్మికులు సోమవారం వంట వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంద రమేష్ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని,ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు సమ్మెబాట వీడమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జుమిడి రవీందర్, కోశాధికారి కామెర రాజ్‌కుమార్, జీపి కార్మికులు గడ్డం ప్రభాకర్, సాయి, వెంకటేష్, మారుతి, దినేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*



షీటీం సేవలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్ జడ్పి ఎస్ఎస్ బాలికల పాఠశాలలో జిల్లా ఎస్పీ కె.సురేష్‌కుమార్, అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలు, విద్యార్థులు, యువతులు ఎవరైనా హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు గురైతే షీటీమ్‌ను సంప్రదించాలని సూచించారు.సైబర్ నేరాఉల, సోషన్ మీడియా వేధింపులు, లింగ సమానత్వం, ఇతర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. ఏదైనా అత్యవసర సమ యంలో డయల్ 100కు కాల్ చేయాలని లేదా సీటీం నెం. 8712670565కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీటీం సభ్యులు సునిత, రమా,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈస్‌గా శివమల్లన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*కాగజ్‌నగర్ రూరల్ , ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి దేవాలయంలో బెంగాలీ వాసులు, భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక శ్రావణ సోమవారం సందర్భంగా ఉదయాన్నే ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు చేరుకుని స్వామివారిని దర్శించుకుని వేది పండితులు నరహరి శర్మ, అర్చకులు సంతోష్ శర్మలచే ప్రత్యేక పూజలు చేశారు. అధిక శ్రావణ సోమవారం కావడంతో బెంగాలీ వాసులు, భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో రావడంతో ఆలయమంతా భక్తులతో కిటకిటలాడింది. ధినేష్ అసోపా దంపతులు, చేశుక్ లోయా దంపతులు స్వామి వారిని దర్శించుకుని అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు.




# ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మీషన్లు

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్వ పాఠశాలలో 6వ తరగతిలో 5 సీట్లకు 7,8,9వ తరగతుల్లో ఒక్కొక్కటి చొప్పున ఖాళీ అయిన సీట్లకు ఆగస్టు 1వ తేదీ (మంగళవారం) స్పాట్ అడ్మీషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆకస్తి గల విద్యార్థులు మధ్యాహ్నం 3 గంటలకు పాఠశాలకు హాజరై బోనఫైడ్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్‌లో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందని, ఆసిఫాబాద్ మండల స్థానికులకు ప్రాదాన్యత ఉంటుందని తెలిపారు.

# రైతు భీమా రఖాస్తుల స్వీకరణ

*పెంచికల్‌పేట్ , ప్రభాతవార్త :*



పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామంలో కొత్తగా పాస్‌బుక్ మరియు కొత్తగా పోడు పట్టాలు వచ్చిన రైతుల నుండి భీమా కోసం దరఖాస్తులు స్వీకరించారు. పట్టాదారు రైతు మరణిస్తే రైతుభీమా ద్వారా నామినికి 5 లక్షల రూపాయలు రావడం జరుగుతుందని మరియు ఇప్పటి వరకు రైతు భీమా దరఖాస్తు చేసుకోని రైతులు ఆగసుటన 5 చివరి తేదీ కావున రైతులు తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కాఢ్డ, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్, దరఖాస్తు ఫారం స్వయంగా పట్టాదారు రైతు వచ్చి భీమా నమోదు చేసుకోవాలని ఏఈఓ లావణ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజన్న, కోఆప్షన్ భ్యులు సాజీద్, చంద్రకాంత్, గ్రామరైతులు పాల్గొన్నారు. అనంతరం ఆయా గ్రామాల పరిధిలోని ఏఈఓలు శ్రీ విద్య, గౌషియా బేగం, లావణ్య పత్తి పంటలను పరిశ్ఱలించి రైతుకలు పలు సూచనలు చేశారు. పంటపై ఉన్న బురదను వాటర్‌తో పిచికారి చేసి తొలగించాలని అన్నారు. లాగే లీటర్ నీటికి 10 గ్రాముల 19:19:19 లేదా యూరియా 20 గ్రాముల 1 లీటరన నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.

# పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంపొందించాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని డీఈఓ అశోక్ సూచిం చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ బాలికల పాఠశాలలో ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమంను ప్రారంభించి మాట్లాడారు. ఏడు ప్రధాన క్షేత్రాలు, 48 కీల ప్రమాణాల ఆధారంగా రూపొందించబడిన శాలసిద్ధితో పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని, ఎప్పటికప్పుడు పాఠశాలల పురోగతిని అంచనా వేసుకోవచ్చని అన్నారు పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించుకోవచ్చని పాఠశాలల్లో వసతులు సమకూర్చుకోవచ్చని తెలిపారు. అంతకు ముందు క్వాలికీట కో ఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని 31 పాఠశాలల్లో శాలసిద్ధి కార్యక్రమం కొసాగుతుందని, దీనిని నిరంతరం సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు రాథోడ్ సుభాస్, స్వర్న, అబిదలి, ఏసీబి ఉదయ్ బాబు, రిసోర్స్ పర్సన్ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికలు లేకనే పెను విపత్తు..

**-నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలి -ఎకరాకు రూ.50వేల పరిహారం అందించాలి -చెక్‌డ్యాం నిర్మాణం శాస్త్రీయబద్ధంగా లేదు -ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



**కాటారం/మల్హార్‌రావు, జూలై 31, ప్రభాతవార్త**


ప్రభుత్వ ప్రణాళికలు, ఇరిగేషన్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకనే విపత్తులో భాగంగా చెరువులు, కుంటలకు గండ్లుపడి మోరంచపల్లి గ్రామం వరదలకు కొట్టుకు పోయి ప్రజలు సర్వం కోల్పోయి రోడ్డునపడ్డారని మాజీమంత్రి, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కాటారం మండలంలోని దామరకుంట, గుండ్రాత్‌పల్లి, మల్హార్‌రావుమండలంలోని వల్లెంకుంట, కుంభం పల్లి గ్రామాల్లో వరదల్లో కొట్టుకపోయిన మానేరు పరివాహక ప్రాంతాల్లో ఉన్న పొలాల్లో ఇసుక మేటలను బాధిత రైతులతో కలిసి పరిశీలించి భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పొలాల్లో ఇంత పెద్ద ఎత్తున మేటలు వేయడానికి ఇసుక మాఫియే కారణం అన్నారు. ప్రభుత్వం ఇసుక మాఫియాను ప్రోత్సహించడం సిగ్గు చేటన్నారు. ఇసుక వ్యాపారులు మానేరు ఒడ్డున పెద్ద ఎత్తున కుప్పలు తెప్పలుగా నిల్వలు చేయడంతో భారీ వరదలకు పొలాల్లో ఐదు నుండి పది ఫీట్ల మేర మేటలు వేసినట్లు తెలిపారు. ఒక్కో ఎకరానికి ఇసుక దిబ్బలు తొలగించాలంటే రూ.యాభై వేల నుంచి డైబ్భై వేల వరకు ఖర్చు అవుతుందని, ఇందుకు ప్రభుత్వం ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వరదల్లో కొట్టుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు, విద్యుత్ స్థంభాలను వెంటనే పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ హయంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులపై ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లడమే కాకుండా సంబంధించిన ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ, మానవ తప్పిదంతోనే మోరంచపల్లిలాంటి విషాధకరమైన సంఘటనలు జరిగినట్లు తెలిపారు. మోరంచపల్లి విషాధానికి ముఖ్య కారణంపైన ఉన్న 69కుంటలు, చెరువులు తెగి మోరం వాగులోకి వరద రావడంతోనే పెను విపత్తు చోటు చేసుకుంది మనోవేదనకు గురయ్యారు. ప్రభుత్వం చెక్‌డ్యాంల నిర్మాణాల విషయంలో గుత్తేదారుల జేబులు నింపేందుకు, కమీషన్‌లకు కక్కుర్తి పడిందే తప్ప శాస్త్రీయబద్ధంగా నిర్మించక పోవడం. చెక్‌డ్యాం సమీపంలో కరకట్టలు నిర్మించక పోవడంతో వేలాది ఎకరాల్లో ఇసుక మేటలు పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారుల తప్పిదంతోనే తెలంగాణలో రైతాంగం తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం సిఎం కేసిఆర్ కండ్లు తెరిచి చెక్‌డ్యాంల నిర్మాణాలు శాస్త్రీయబద్ధంగా జరిగాయ లేదా అని తేల్చడానికి నిపుణులతో ఒక కమిటీని వేసి నిర్ధారించి బాధ్యులైన అధికారులపై, గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో గంగారం, విలాసాగర్, దామరకుంట, వల్లెంకుంట, మల్లారం, తాడిచర్ల, ఖమ్మంపల్లి, చిన్న ఓదాల తదితర గ్రామాలకు ఇప్పటికైన ముప్పు ఉందని కరకట్టలు నిర్మించాలని, గత నాలుగూదేండ్లుగా చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు, ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాటారం వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, రాజిరెడ్డి, గుడాల శ్రీనివాస్, కారెంగల తిరుపతి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, ఎంపిటీసీ నాగరాణి, కొండ రాజమ్మ, దామెరకుంట మాజీ ఎంపిటీసీ మారగోని శంకర్ గౌడ్, రమేష్, మమత, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో క్షుద్రపూజల కలకలం..!

**-మూఢనమ్మకాలను వీడని ప్రజలు...**

**మహాముత్తారం, జూలై 31, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహ ముత్తారం మండలంలోని కోనంపేట వాటర్‌గ్రిడ్ మూడు దారుల కూడలి వద్ద ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్రపూజలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కనిపించాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నల్లబొగ్గులు, నిమ్మకాయలు, కోడిగుడ్లు, దీపం తదితర వస్తువులు పెట్టిన ఆనవాళ్లు



కనిపిస్తున్నాయి. దీంతో అటుగా వెళ్తున్న ప్రయాణీకులు, ప్రజలు భయం భయంగా తమ ప్రయాణాలను సాగిస్తున్నారు. ఇప్పటికే ఇదే ప్రాంతంలో పలుమార్లు ఇలాంటి వ్యవహారాలు చేశారని పలువురు చెప్పకనే చెబుతున్నారు. గతంఒల ఇలాంటి విషయాల పట్ల పోలీస్ అధికారులు కళాజాత బృందాలచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించేవారు. ఏది ఏమైనా కానీ ఇలాంటి మూఢ నమ్మకాలపై ప్రజల విశ్వాసాన్ని వీడనాడేలా ప్రభుత్వ యంత్రాంగం నాటికల ద్వారా అవగాహన కల్పిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్

**కాటారం, జూలై 31, ప్రభాతవార్త**

నూతన జాతీయ విద్యావిధానం-2020రద్దు చేయాలని నేడు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో 'ఛలో రాజ్‌భవన్' కార్యాక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యావిధానం 2020రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. కావున అధిక సంఖ్యలో తరలి వచ్చి ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొడ్డు నరేష్, బొడ్డు అంజి తదితరులు పాల్గొన్నారు.



## భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఎస్పికి ఫిర్యాదు



**కాటారం, జూలై 31, ప్రభాతవార్త**

మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోతుల్వాయి శివారులో గల సర్వే నంబర్ 274/1/ఏ లో పొలంను గత 40సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నట్లు సిద్ధం మొండయ్య, సాయి కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కాగా గ్రామానికి చెంఇన కొంతమంది పంచాయతీ పెట్టి బెదిరించి హత్య ప్రయత్నం చేసి గత నెల 30 శుక్రవారం అర్ధరాత్రి పొలంలోకి అక్రమంగా ప్రవేశించి హద్దులు చెరిపి భూమిని కబ్జా చేసినట్లు తెలిపారు. కాగా ఇట్టి విషయంపై చట్టరీత్యా సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఎస్సీ కమ్యూనిటి హాల్‌కు రూ.లక్ష 50 వేల ప్రొసిడింగ్ కాపీ అందజేత



**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

లోకేశ్వరం మండలంలోని హద్గాం గ్రామానికి జిల్ల పరిషత్ నిధుల నుంచి ఎస్సీ కమ్యూనిటి హాల్ కొరకు ఒక లక్ష 50 వేల రూపాయల ప్రొసిడింగ్ కాపీని సోమవారం రోజున మండల నాయకఉలతో కలిసి కమిటి సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ శ్యామ్‌సుందర్, సర్పంచ్‌లు వెంకట్‌రావు, కపిల్, భీమ్‌రావు పటేల్, సాయన్న, ఎంపిటిసి అనిల్, దత్తు పటేల్, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, పిఎసిఎస్ డైరెక్టర్ సుధీర్‌రెడ్డి, నాయకులు దిలీప్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేంధర్‌ను కలిసిన నిర్మల్ జిల్లా ముదిరాజ్ మహాసభ నేతలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజు బీజేపీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మెన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్ పర్యటన సందర్భంగా నిర్మల్ జిల్లా ముదిరాజ్ మహాసభ నేతలు గంజాల్ గ్రామం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేంధర్‌కు జిల్లా ముదిరాజ్ మహాసభ యువత విభాగం అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్ పూలబొక్కేను అందజేసి ఘనంగా సన్మానించారు. నిర్మల్ పట్టణం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ మండలాల నుంచి ముదిరాజ్‌లు తరలివచ్చి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనతో పలు విషయాలపై వారు చర్చించారు

## పెరుక సంఘం మండల అధ్యక్షునిగా తిప్పని రాజశేఖర్

**మహాముత్తారం, జూలై 31, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పురగిరి క్షత్రియ పెరుక కుల సంఘం అధ్యక్షుడు సూరం రవీందర్ ఆధ్వర్యంలో సోమవారం మహాముత్తారం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈమేరకు నియామక ఉత్తర్వులను జిల్లా అధ్యక్షులు జారీ చేశారు. మండల అధ్యక్షునిగా తప్పిని రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా గోళ్ల రమేష్, ఉపాధ్యక్షులుగా బుర్రి శ్రీనివాస్, రాంశెట్టి సదానందం, కోశాధికారిగా మేర్గు వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా తిప్పని రవి, కార్యవర్గ సభ్యులుగా అర్శం లింగమూర్తి, ఎంగిలి రాజమల్లు, దుంద్ర మల్లయ్య, తిప్పని సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ..పెరుక కుల ఐక్యత కోసం అందరూ ఒక్కటిగా కావాలన్నారు. కులస్థులు సామాజికంగా,ఆ ఇర్థకంగా బలోపేతం కావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు రామినేని రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కానుగంటి శ్రీనివాస్, సొంశెట్టి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కారుకూరి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధమా..?



## -రేవూరికి కాంగ్రెస్ పార్టీ నాయకుల సవాళు

**నర్సంపేట, జులై 32, ప్రభాతవార్త**

రైల్వే కాంట్రాక్టుల కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీలో చేరి రాజకీయ పబ్బం గడుపుతున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధికార పార్టీని విమర్శించకుండా ప్రతిపక్ష పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేయడం వారి నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిసిసి సభ్యులు పెండం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్‌లు మాట్లాడుతూ టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధికి ప్రస్తుత బిజెపి నాయకులు అయిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి ఏమి సంబంధం అని అధికార పక్షాన్ని ప్రశ్నించకుండా మాధవరెడ్డి గెలుపు చేరువలో ఉన్నారని గమనించిన రేవూరి ప్రకాష్ రెడ్డి తన రాజకీయ ఉనికి చాటుకోవడం కోసం మాధవరెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని 2004 నుండి 2014 వరకు కాంగ్రెస్ అధికారంలో ఉన్న రోజుల్లో రంగయ్య చెరువు రిజర్వాయర్కు 300 కోట్లు 365 హైవే ఏర్పాటుకు మరియు మోడల్ స్కూల్,సక్సెస్ స్కూల్‌ల నిర్మాణానికి కృషి చేసింది మాజీ శాసనసభ్యులు మాధవరెడ్డి అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని పాకాల సీసీ లైనింగ్ మాధన్నపేట సిసి లైనింగ్‌తో పాటు నియోజకవర్గంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసింది మాధవరెడ్డి అని గుర్తు చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేసింది మాధవరెడ్డి అన్న విషయం గుర్తుపెట్టుకోవాలని పాకాల సీసీ లైనింగ్ మాధన్నపేట సీసీ లైనింగ్‌తో పాటు నియోజకవర్గ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసింది మాధవరెడ్డి అని గుర్తు చేశారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్‌చేశారు. రేవూరి ప్రకాష్‌రెడ్డికి విజ్ఞత బాధ్యతగల రాజకీయ నాయకుడు అయిఉంటే అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీని స్థానిక శాసన సభ్యులను విమర్శించాలే తప్ప ప్రతిపక్ష పార్టీ నాయకుడైన మాధవరెడ్డిని విమర్శించడం అవివేకానికి నిదర్శనం అని చదువు ఎక్కువైతే ఉన్న మతి పోయినట్లు వారు వ్యవహరిస్తున్నారని నేటి రోజున వారు ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో 10 శాతం మంది కూడా కార్యకర్తలు లేరని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వారి పార్టీ శక్తి ఎంతో వారి ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. 610 జీవో చైర్మన్‌గా ఉండి ఉద్యోగాల రికార్డులు అప్పగించకుండా తెలంగాణ నిరుద్యోగులకు ద్రోహం చేశారని, భవిష్యత్తులో మాధవరెడ్డిపై తప్పుడు ప్రసంగాలు చేస్తే మాధవరెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరుకోరని తగిన గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ములకల వినోద సాంబయ్య, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, మహిళా పట్టణ అధ్యక్షురాలు నూనె పద్మ, కొలువుల వెంకటేశ్వర్లు, పంబి వంశీ, రాజేశ్వరరావు, గంధం నరేందర్, ఓర్సు సాంబయ్య, నాడెం నగేష్, రామగోని శ్రీనివాస్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, గిరగాని రమేష్, శ్రీరామోజు మురళీ, గొర్రె నవీన్, బాణాల శ్రీనివాస్, ఓర్సు శ్రీనివాస్, గోపు మహేందర్ రెడ్డి, కటారి ఉత్తమ్, మైదం రాకేష్, కుమార్, జన్ను మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిక



**ఖానాపురం, జులై 31, ప్రభాతవార్త**

మండలంలోని కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిని మండల ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామిలు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తోట బిక్షపతి, ముద్దునూరు ప్రభాకర్, పల్నాటి స్వామి, భక్కి శ్రావణ్కుమార్, నాంపల్లి రాజు, జాటోతు రాజు, గుగులోతు తారాచంద్, నూనావత్ బాబు, అజ్మీర సార్య, జాటోతు వీర్య, జాటోతు కోబల్‌లు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకట రామనర్సయ్య, సర్పంచ్ భూసరమా, అశోక్, గ్రామ పార్టీ అధ్యక్షులు జాటోతు రమేష్, సీనియర్ నాయకులు, జాటోతు బాలు, జాటోతు సదర్‌లాల్, జెరిపోతుల వెంకటేశ్వర్లు, పోతరాజు కట్టయ్య, మద్దూరి బాబు, సొసైటి డైరెక్టర్ సొంటి లక్ష్మణన, ఉపసర్పంచ్ వీరపాక స్వామి, వార్డు మెంబర్లు పోతరాజు, కుమారస్వామి, కోరి రాము, యూత్ అధ్యక్షులు కసుభాద అనిల్‌కుమార్, ఏమ్మ, రమేష్‌లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు చెక్కులు పంపిణి చేయాలి

### - ఐదు నెలలు గడుస్తున్నా రైతులను పట్టించుకోని ప్రభుత్వం



**నెక్కొండ, జులై 31, ప్రభాతవార్త**

పంట నష్టపోయిన రైతులకు వెంటనే చెక్కులను పంపిణి చేయాలని ఐదు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఎస్టీ సె ల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్య తిరుమల్ చౌహాన్ అన్నారు. గత ఐదు నెలల క్రింద అకాల వర్షానికి మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని స్వయంగా ముఖ్యమంత్రి నర్సంపేట నియోజకవర్గానికి వచ్చి నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయల నష్టపరిహారం ఇస్తామని భరోసా ఇచ్చి పోయిన విషయం అందరికీ తెలిసిందే. కానీ సుమారు ఐదు నెలలు గడుస్తున్నా కనీసం ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఏ రైతుకు రాలేదు. దయచేసి అయ్యా ముఖ్యమంత్రి నర్సంపేట నియోజకవర్గ రైతుల మీద ప్రేమ ఉంటే తక్షణమే పంట నష్టపరిహారాన్ని చెల్లించవల్సిందిగా కోరుతూ నర్సంపేట నియోజకవర్గంలో రైతులకు ఇచ్చిన హామిని తక్షణమే అమలు చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని నష్టపోయిన రైతుల అకౌంట్లో లేదా చెక్కుల రూపంలో పంట నష్టపరిహారాన్ని చెల్లించల్సిందిగా కోరారు.

## ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలి



**ఖానాపురం, జులై 31, ప్రభాతవార్త**

పశువుల్లో ఎదురయ్యే అనారోగ్య సమస్యలను ప్రభుత్వ పశువైద్య శిబిరాల ద్వారా నివారించుకొని ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలని మండల పశువైద్యాధికారి డా. ఎస్. శ్రీలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పశువులకు గాలికుంటునివారణకు టీకాలు, నట్టల నివారణ మందులను నేటి నుండి 29-08-2023 వరకు రంగాపురం, కొత్తూరు, రాగంపే, ఖానాపురం, బుదరావుపేట, మంగళవారిపేట, మనుబోతులగడ్డ, ఆయోగ్యనగర్, అశోక్‌నగర్, దబీర్‌పేట, కీర్యతండా గ్రామాలలో పంపిణి చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## తొలిమెట్టు శిక్షణను విజయవంతం చేయాలి



**చెన్నారావుపేట, జులై 31, ప్రభాతవార్త**

తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోర్సు డైరెక్టర్ మండల నోడల్ ఆఫీసర్ బైరి సరళ అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండలంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఆగస్టు 2 నుండి జరిగే మండల స్థాయి తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్లానింగ్, మీటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, తెలుగు, ఇంగ్లీషు, గణితం సబ్జెక్టులపై ఆగస్టు 2 నుండి 8 వరకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని నోడల్ ఆఫీసర్ తెలిపారు. అలాగే ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరు సబ్జెక్టుల వారిగా శిక్షణకు హాజరయ్యే విధంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తెలియజేయాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం మండలంలోని కెజిబివి పాఠశాలలో ఆగస్టు 2న ఉదయం 9గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంకు హాజరయ్యే ఉపాధ్యాయులు టెక్స్ బుక్స్, టీఎల్ఎం మెటీరియల్‌తో పాటుగా లంచ్‌బాక్స్ కూడా తెచ్చుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.జి రాయపురెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, రజిని, రిసోర్స్ పర్సన్‌లు యాకయ్య, సుభాష్, సుధాకర్‌రెడ్డి, ప్రతాప్, రవి, సాంబయ్య, ఎంఆర్‌సి సిబ్బంది, అశోక్, స్వప్న, యాదగిరి, సీఆర్పిలు సంపత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## యూత్‌కాంగ్రెస్ వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బండి శివకుమార్



**నెక్కొండ, జులై 31, ప్రభాతవార్త**

యూత్ కాంగ్రెస్ వంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా బండి శివకుమార్ నెక్కొండ మండల కేంద్రానికి చెందిన అడ్వకేట్ బండి శివకుమార్‌ని వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు శివసేనారెడ్డి తెలిపారు. నియామక పత్రాన్ని మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన నాయకత్వానికి తన నియామకానికి సహకరించిన దొంతి మాధవరెడ్డికి, పిసిసి నెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మైనార్టీలు లక్ష రూపాయల ఆర్థికసాయం పథకంను వినియోగించుకోవాలి



**ఖానాపురం, జులై 31, ప్రభాతవార్త**

ఖానాపురం మండల మైనార్టీలు లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకాన్ని వినియోగించుకోవాలని మండల కోఆప్షన్ మెంబర్ ఎస్‌కే మస్తాన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ మైనార్టీలు ఆర్థికంగా ఎదగడం కోసం పూర్తి సబ్సిడతో యూనిట్స్ నెలకొల్పడానికి లక్ష రూపాయలు నగదు సహాయం చేయబోతుందని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిలు ఏ రాష్ట్రంలో చేయని సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు ఈ నెల 31 నుండి ఆగస్టు 14 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## సమాచార హక్కు కోసం లోకాయుక్తకు ఫిర్యాదు



**నర్సంపేట, జులై 31, ప్రభాతవార్త**

వ్యవసాయ శాఖ, రెవిన్యూశాఖ, ఎక్సైజ్ శాఖల సమాచారం కోసం లోకాయిక్త సంస్థకు స్థానిక నర్సంపేట కోర్టులో ఫిర్యాదు చేసినట్లు సమాచార హక్కు పరిరక్షణ సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, జిల్లా ఇంచార్జి పూర్ణకుమార్‌లు తెలిపారు. ఇందుకు సంబందించిన వివరాలు వారు చెప్పిన విధంగా ఉన్నాయి. నాలుగు సంవత్సరాల క్రితం చెన్నారావుపేట మండలం జల్లి రావికుంటచెరువు అన్యాక్రాంతం అవుతుందని స్థానిక తహసీల్దార్ ఆర్డీవో, కలెక్టర్‌కు నీటి పారుదల శాఖ అధికారులకు సైతం చెరువు శిఖం హద్దుల గురించి సమాచారం అడిగామన్నారు. ఇదిలా ఉంటే సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడంలో ఆలస్యం చేయడమే కాకుండా తప్పుడు సమాచారం ఇచ్చారని దీంతో సుమారు 16 ఎకరాల 37 గుంటల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లోకి అన్యాక్రాంతం అయిందన్నారు. ఇట్టి విషయమై లోకాయుక్తకు ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేదన్నారు. ఇట్టి సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన లోకాయుక్త అధికారులతో పాటు ఆయా శాఖా అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక కోర్టులో అప్పులు చేసినట్లు తెలిపారు. వీరితో పాటు జిల్లా న్యాయ శాఖ ఇంచార్జి షేక్ రహిమోద్దిన్, ప్రధాన కార్యదర్శి వీరేందర్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జాటోతు యాకుబ్ చెన్నారావుపేట మండల ఉపాధ్యక్షులు పూస సుదర్శన్, ఆర్టీఐ నర్సంపేట సభ్యులు రంజిత్‌లు ఉన్నారు.

# విద్యారంగంలో కేంద్ర బిందువుగా మారిన బెల్లంపల్లి సిఓఈ

**-మహనీయుల త్యాగాలు మరవకుండా ముందుకు సాగండి**

**-బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి మహనీయుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారి స్ఫూర్తి మార్గంలో ముందుకు సాగాలని బెల్లంపల్లి ఏసిపి పంతాటి సదయ్య అన్నారు. సోమవారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలేన్సీ బెల్లంపల్లిలో జరిగిన ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య, ఎంఈఓ పి.మహేశ్వరి రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతరం కళాశాల ప్రిన్సిపల్ ఐనాల సైదులు అధ్యక్షతన జరిగిన సభాకార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గురుకులంలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థ్థలు నూతనంగా గురుకులానికి వచ్చే తమ్ముళ్లతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారిలో భయం ఆందోళన ఇంటి మీద బెంగను ప్రేమతో దూరం చేయాలని సూచించారు. ఇట్లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని కలలను వెలికి తీస్తాయని స్నేహపూర్వక సంబధాలు మరింత బలపడేలా చేస్తాయని అన్నారు. విద్యార్థులు బెల్లంపల్లి కీర్తిని దేశం నలుమూలాల చాటేలా చక్కగా చదువుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్న ప్రాంతానికి, కనిపించిన తల్లిదండ్రులకు చెడ్డ పేరు తీసుకు రాకుండా ఉన్నతంగా ఎదగాలన్నారు. గొప్ప స్నేహితుని కలిగి ఉండడం అదృష్టమని అట్లాంటి మంచి స్నేహితులు గురుకులాల్లో కోకొల్లలుగా ఉన్నారన్నారు. గురుకులాల కీర్తి ప్రతిష్టలను పెంచేలా సిఓఈ ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపల్ కళాశాలలో ఇప్పటి వరకు పలు యూనివర్సిటీలు, ఎన్ఐటి, ఐఐటిలు వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో సీట్లు సాధించిన విద్యార్థుల ప్రతిభ గురించి వివరించారు.

**-కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఒకరికొరు సహకరించుకోవాలి...**

విశిష్ట అతిథిగా పాల్గొన్న బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ కె.సమ్మయ్య మాట్లాడుతూ కొత్త విషయాలను నేర్చుకోవడంలో ఒకరికొకరు సహకరించుకోవాలని సూచించారు. బెల్లంపల్లి సిఓఈ అన్ని రంగాల్లో ముందు ఉండడం ఇతరులకు ఆదర్శంగా తయారు కావడం వ్యక్తిగతంగా నాకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. పేదింటి బిడ్డలు ఉన్నత చదువు లకు వెళ్లడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి మండల విద్యాధికారి పి.మహేశ్వరి రెడ్డి మాట్లాడుతూ బెల్లంపల్లి విద్యా రంగంలో కేంద్ర బిందు వుగా మారిన బెల్లంపల్లి సిఓఈ తన పరిధిలో ఉండడం గర్వకారణం అన్నారు. జాతీయ స్థాయిలో అవార్డులు పొందుతూ ఉత్తమంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపా ధ్యాయులు సేవలు ఇతరులకు ఆదర్శ నీయమన్నారు. అనంతరం కొనసాగిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకటు ్టకున్నాయి. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటి గౌరవా ధ్యక్షులు దాగం తిరుపతి, అధ్యక్షుడు పూదరి నగేష్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ కె.రాజు కుమార్, జెవివి కొక్కుల రాజేశ్వర్, అధ్యాపకులు చందా లక్ష్మీ నారాయణ, నాగిని శ్రీరామవర్మ, యం.డి రఫి, అనుముల అనిరుద్, ఆకేనపల్లి రాజేషన, తాటిపాముల నరేష్, శాతరాజు తిరుపతి, శ్యామ్ సుందర్ రాజు, కామెర ప్రేమలత, అల్లూరి వామన్, కొరల్ల శివ తేజస్వి, ఐ.మల్లేష్, మిట్ట రమేష్, నడిగోటి రాకేష్, సిబ్బంది గోదారి రాజశేఖర్, రాగడి సమంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కులకై ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

**- ఈనెల 9న లక్ష మందితో భారీ బహిరంగ సభ**

**- ఎంపీ సోయం బాపురావును విమర్శిస్తే ఊరుకోం**

**-తుడుందెబ్బ జిల్లా కమిటీ, ఇంద్రవెల్లి మండల కమిటీ రద్దు**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



తొమ్మిది తెగల ఆదివాసీలు ఏకమైన న్యాయబద్ధమైన హక్కుల కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఆదివాసీ 9తెగల సమన్వయకర్త సిడాం భీంరావు అన్నారు. మండలంలోని కేస్లాపూర్ నాగోబా దర్బర్ హాల్లో ఉమ్మడి జిల్లా తొమ్మిది తెగల ఆదివాసీ సంఘాలు, రాయిసెంటర్ సామెడీలు, గ్రామాల పటేళ్లతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఉమ్మడి జిల్లా ఆదివాసీ సంఘాల నాయ కులు, రాయిసెంటర్ సార్మెడిలు, పటేల్ లతో పాటు ఖమ్మం, వరంగలన జిల్లాల నుంచి ఆదివాసీ ప్రతినిధులు హాజర య్యారు. కాగా ముందుగా ఆది వాసీ సమ స్యలు, హక్కులపై వచ్చిన వక్తల నుంచి అభిప్రా యాలు సేకరించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రాయిసెంటర్ ఆధ్వర్యంలో ఆగస్టు 9న కేస్లాపూర్ ఆదివాసీ ప్రపంచ దినోత్సవాన్ని పురస్కరించుకొని లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఎంపీ సోయం బాపురావు కావలనే లంబాడీ తెగకు చెందిన నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, దీనిపై ఆదివాసీ సమాజం ఖండిస్తుందని, అదేవిధంగా తుడుందెబ్బ జిల్లా కమిటీ, ఇంద్రవెల్లి మండల కమిటీలను రద్దు చేసినట్లు తీర్మానం చేశారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శులు ముక్తి రాజు, కోడెం వెంకటేశ్వర్లు, కోడప నగేష్, జిల్లా గౌరవాధ్యక్షులు అర్క ఖమ్ము, ఆదివాసీల ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొంది వెంకటరమణ, ఉపాధ్యక్షులు అనక దేవేందర్, జిల్లా అధ్యక్షులు కనక రామారావు, విశ్రాంతి జాయింట్ కలెక్టర్ కల్తీ వీరమల్లు, విక్రంతి అదన ఎస్పీలు సీతారాములు, సెడ్మాకి గోద్రు జిల్లా సార్డీలు మెస్రం దుర్గు, మెస్రం వెంకట్రావు, తుమ్రు జుగాదివార్, మెస్రం చిన్ను, మెస్రం సుదర్శన్, ఆదివాసీ సంఘాల నాయకులు మెస్రం నాగనాథ్ పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలి

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి జీయం కార్యాలయంలో జీయం జి మోహన్ రెడ్డి, ఏరియా ఏఎస్వో ఎం.రవీందర్ ఆధ్వ ర్యంలో అన్ని గనులు డిపార్ట్ మెంట్ల సేఫ్టీ అధికారుల ఇతర ఉన్నతాధికారులతో సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని అధికారులకు సూచించారు. పని స్థలాలను నిషితంగా పరిశీలించిన అనంతరమే విధులు నిర్వహించడం మంచిదని అన్నారు. సూపర్వైజర్లు పక్కాగా పని స్థలాలను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో 30 పోలీస్ యాక్ట్

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రశాంతతను పెంపొందించేందుకు 31 జూలై 2023 నుండి 31 ఆగస్టు 2023 వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కె. సురేసకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్యాక్ట్ 1961 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజన్ పోలీస్ అధికారి పోలీస్ ఉన్నత అధికారుల నుండి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదని, నిషేధిత వస్తువులను ఆయుధములను వాడరాదని అన్నారు. ఈ నియమాలను ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1961 కింద శిక్షార్హులు అవుతారని ఎస్పీ పేర్కొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారానికి కృషి

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



న్యాయస్థానంలో కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించేదుకు కృషి చేస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి. జి.ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, డిసిపి సుధీర్ రామ్ నాథ్ కేకన్తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయస్థానంలో కేసుల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలోని వివిధ కోర్టులలో ఉన్న క్రిమినల్ కేసులలో సత్వర విచారణ జరుగుతుందని, క్రింద కోర్టులో ఎన్.డి.డబ్ల్యూ కేసులు జైళ్ళలో ఉన్నటువంటి ఖైదీ గురించి న్యాయవిచారణ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎక్సైజ్ కేసులలో వచ్చే సాక్షులను పోలీసులు కేసుల పూర్వాపరాలు విశధీకరించి బాధితులకు న్యాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలీసుల పనితీరు, కేసుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్షించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిపి తిరుపతి రెడ్డి, ఎక్సైజ్ కమిషనర్, న్యాయవాదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోటపల్లి మండలంలోని కొండంపేట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**-ప్రాణహిత పరివాహక, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో స్పెషల్ పార్టీ పోలీసులతో ముమ్మర తనిఖీలు**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జైపూర్ ఏసిపి మోహన్ ఉత్తర్వులతో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రామగుండం, కమీషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా, జైపూర్ సబ్ డివిజన్, చెన్నూర్ రూరల్ సర్కిల్, కోటపల్లి పోలీస్ స్టేషను పరిధిలో కొండంపేట్ గ్రామంలో స్పెషల్ పార్టీ టిఎస్ఎస్పి, స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి ఏరియా డామినేషన్, మావోయిస్టు ప్రభావిత గ్రామాలలోని సందర్శించి, ఆ దారిలోని కల్వర్టులను తనిఖీ చేశారు. గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గ్రామస్థులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు. మావోయిస్టులకు సంబంధించి వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, మీ భద్రత మా బాధ్యత అని వారికి చెప్పడం జరిగింది. మావోలు గాని అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే, ఎలాంటి సమాచారం ఉన్న సంబంధిత అధికారులకు చెప్పాలన్నారు. సంఘవిద్రోహక శక్తులకు సహకరించవద్దని యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. వాహనాలను తనిఖీ చేసి 23 ద్విచక్రవాహనాలను, 2 ఆటోలు సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొటపల్లి ఎస్సై సురేష్, నీల్వాయి ఎస్సై సుబ్బారావు, స్పెషల్ పార్టీ టిఎస్ఎస్పి ఫోర్స్, స్థానిక పోలీస్ సిబ్బంది 30 మంది పాల్గొన్నారు.

## ఎస్సైకి ఘన స్వాగతం పలికిన విలేకరులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ధనశ్రీ తలమడుగు ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులందరూ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు సహకరిస్తూ మండలాన్ని అన్ని విధాల కాపాడుతూ సంరక్షించుకోవాలని ఎస్సై ధనశ్రీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు అశోక్, గౌరవాధ్యక్షులు ఆడెల్లు, ప్రధాన కార్యదిర్శ శివకృష్ణ, విలేకరులు మహేందర్, రవికాంత్, శ్రీనివాస్, అరవింద్, నగేష్, నరేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.